
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన **అంకుశం**


సంచలన సాయంకాలం దినపత్రిక



ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 140 | ఆదివారం 13 సెప్టెంబర్ 2026 | పేజీలు : 4 | వెల : 3/-


# యువ క్రికెటర్ల కోసం కదిలిన ఆర్డీటీ



- గ్రామీణ ప్రాంతాల్లో యువ క్రికెటర్ల గుర్తింపునకు యాక్షన్ ప్లాన్
- బాలికల విభాగంలో ఎంపికలు పూర్తి
- మహిళా క్రికెట్ సెలక్షన్లకు 500 మంది మహిళా క్రికెటర్లు హాజరు
- ఈ నెల 16 నుంచి బాలుర విభాగంలో ఎంపిక మడకశిర నుంచి ప్రారంభం
- ఎంపికైన యువ మహిళా క్రికెటర్లకు ప్రత్యేక శిక్షణా శిబిరం

**(అంకుశం, ప్రతినిధిఅనంతపురం, సెప్టెంబర్ 13):**

రాష్ట్ర చరిత్రలో ఏ జిల్లాలో లేని విధంగా అనంతపురం జిల్లాలో నిత్యం అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యంగా క్రీడాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం ను నిర్మించి దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నఆర్డిటి సంస్థ ఇప్పుడు అనంతపురం జిల్లాలో యువ క్రికెటర్ల ప్రతిభను గుర్తించి సాన పట్టేందుకు ప్రత్యేక ప్రణాళికలు ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మంచో ఫెర్రర్ తయారు చేశారు ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లను మహిళా క్రికెటర్లను గుర్తించాలన్న లక్ష్యంతో ఆర్డిటి రూరల్ టాలెంట్ హంట్ పేరుతో మంచో ఫెర్రర్ ప్రత్యేక ప్రణాళికలు తయారుచేసి అన్ని ప్రాంతాల్లో ఎంపికలను చేస్తూ నేరుగా యువ క్రికెటర్లకు అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో ముందుకు కదులుతున్నారు జిల్లాలోని ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లు మహిళా క్రికెటర్లను గుర్తించి భారత క్రికెట్ కంట్రోల్ బోర్డ్ ఎన్సీఏ తరహాలో ఉన్నత శిక్షణను ఇచ్చి రాష్ట్ర స్థాయి జాతీయస్థాయి అంతర్జాతీయ స్థాయి - మిగతా2లో






# గజరాజుల సంరక్షణపై ఆరా

-- కుంకీ ఏనుగులకు ఆహారం అందించిన ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్ నాగబాబు

-- ఖాళీ ప్రాంతాల్లో మొక్కలు నాటాలని అధికారులకు సూచన



**(అంకుశం, పార్వతీపురం మన్యం, సెప్టెంబర్ 13):**

ఆంధ్రప్రదేశ్ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్ నాగబాబు పార్వతీపురం మన్యం జిల్లా సీతానగరం మండలంలోని గుచ్చిమి ఏనుగుల సంరక్షణ కేంద్రాన్ని ఆదివారం సందర్శించారు. పర్యటనలో భాగంగా గుచ్చిమి రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో రావి, వేప మొక్కలను నాటారు. అటవీ ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న ప్రతీ ప్రదేశంలో విస్తతంగా మొక్కలు నాటే కార్యక్రమాలను ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. పచ్చదనం పెంపుతోపాటు అటవీ పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. అనంతరం ఏనుగుల సంరక్షణ కేంద్రంలో కొనసాగుతున్న - మిగతా2లో

# భారీ వర్షాలు పడే అవకాశం

-- ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడి

**(అంకుశం, అమరావతి, సెప్టెంబర్ 13):**

విదర్భ, మధ్యప్రదేశ్ ప్రాంతాలపై కేంద్రీకృతమైన అల్పపీడనం కారణంగా రాబోయే 24 గంటల్లో పశ్చిమ--వాయువ్య దిశగా కదిలే అవకాశం ఉందని, దీని ప్రభావంతో రాష్ట్రంలో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు. ఉత్తరాంధ్ర తీరం వెంబడి 40--60 కిమీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయి. ఏలూరు, ఎన్టీఆర్, కష్ణా, నంద్యాల, కర్నూలు జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన వర్షాలు, పిడుగులు, ఈదురుగాలు వీచే అవకాశం ఉందని వెల్లడించారు.



## అంకురార్పణతో శ్రీవారి సాలకట్ల

# బ్రహ్మోత్సవ ఘట్టాలకు బీజం

సెప్టెంబర్ 14న రాత్రి 7 నుండి 8 గంటల వరకు సేనాధిపతి ఉత్సవం



**అంకుశం న్యూస్ తిరుమల సెప్టెంబర్ 13**

ఈ ఏడాది శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 15వ తేదీ నుండి తిరుమలలో ప్రారంభం కానున్నాయి. వైఖానస ఆగమ సాంప్రదాయం ప్రకారం సెప్టెంబర్ 14వ తేదీ రాత్రి 7గంటల నుండి 8 గంటల మధ్యలో నిర్వహించే అంకురార్పణ ఘట్టంతో ఈ బ్రహ్మోత్సవాలకు బీజం పడనుంది. ఆలయంలోని యాగశాలలో అంకురార్పణ ఘట్టాన్ని శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు. ఆగమశాస్త్రం ప్రకారం ప్రతి వైదిక ఉత్సవానికి ముందు అంకురార్పణ చేపడతారు. - మిగతా2లో

# పెరిగిన డెంగ్యూ కేసులు

-- అంటువ్యాధుల నియంత్రణకు ప్రణాళిక

-- మలేరియా, డెంగ్యూ జ్వరాల తగ్గుదలకు చర్యలు

-- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్



**(అంకుశం, అమరావతి, సెప్టెంబర్ 13):**

వర్షాల నేపథ్యంలో అంటువ్యాధుల వ్యాప్తికి అవకాశం లేకుండా రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ అప్రమత్తమైంది. రాష్ట్రంలో మలేరియా, డెంగ్యూ, స్క్రబ్ టైఫస్, టైఫాయిడ్, నీరు--ఆహారం ద్వారా వచ్చే వ్యాధులు, తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పరిస్థితిపై రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు కేసులు పెరుగుతున్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి తక్షణ నివారణ చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా మలేరియా ప్రభావిత గిరిజన ప్రాంతాల్లో మందు పిచికారీ, దోమతెరల పంపిణీ, దోమల పిల్లల నిర్మూలనను ముమ్మరం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. - మిగతా2లో

# నల్లమాడలో ఘనంగా నూతన ఉట్ల స్తంభం ఏర్పాటు పూజలు నిర్వహించిన ఫ్రెండ్స్ గణేష్ టీం,గ్రామ పెద్దలు

**అంకుశం న్యూస్,నల్లమాడ,సెప్టెంబర్:13:** ఉట్లమానుకు పూజలు నిర్వహించిన ఫ్రెండ్స్ గణేష్ టీం,గ్రామ పెద్దలు.సత్యసాయి జిల్లా,పుట్టపర్తి నియోజకవర్గం,నల్లమాడ మండల కేంద్రంలోని శ్రీ షిరిడీ సాయి ఆలయం వెనుక భాగంలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని నూతనంగా ఏర్పాటు చేసిన ఉట్ల స్తంభానికి శనివారం ఘనంగా పూజలు నిర్వహించారు.ఫ్రెండ్స్ గణేష్ టీం,గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఉట్ల స్తంభానికి పూలమాలలు వేసి,కొబ్బరికాయ కొట్టి,కర్పూర హారతులు సమర్పించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ,వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా సోమవారం నాడు ఉట్ల స్తంభం ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఉట్ల స్తంభాన్ని అధిరోహించిన వారికి రూ.5116 నగదు బహుమతిగా అందజేయనున్నట్లు ప్రకటించారు.అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఫ్రెండ్స్ గణేష్ టీం,గ్రామ పెద్దలు కోరారు.ఈ పూజా కార్యక్రమంలో ఫ్రెండ్స్ గణేష్ టీం సభ్యులు,గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అనంతలో ఉద్యోగస్తుల క్రికెట్ టోర్నమెంట్ సెప్టెంబర్ 19 నుంచి

ఐపీఎల్ తరహాలో కలర్ డ్రెస్సులతో క్రికెట్ టోర్నీ
ఎంప్లాయిస్ క్రికెట్ లీగ్ ప్రారంభం
మచ్చా రామలింగారెడ్డి అధ్యక్షులు ఏపీ వెటర్నన్స్ క్రికెట్ అసోసియేషన్

**అంకుశం స్పోర్ట్స్ న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 13** ఏపీ వెటర్నన్స్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫాదర్ ఫెర్రర్ ఉద్యోగస్తుల క్రికెట్ టోర్నమెంట్ అనంతపురం నగరంలోని ఆర్డిటి మైదానం నందు సెప్టెంబర్19 నుండి ఉమ్మడి అనంతపురం జిల్లా ఉద్యోగస్తుల క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని మచ్చా రామలింగారెడ్డి అధ్యక్షులు వెటర్నన్స్ క్రికెట్ అసోసియేషన్ తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మచ్చా రామలింగారెడ్డి తో పాటు ఉపాధ్యక్షుడు శ్రీధర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కే విజయరాజు సభ్యుల వెంకట్ తదితరులు పాల్గొన్నారు ఐపీఎల్ తరహాలో ఉద్యోగస్తులకు ఎంప్లాయిస్ ప్రీమియర్ లీగ్ అనంతపురం పేరుతో ఈ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని, మచ్చ రామలింగారెడ్డి తెలిపారు.ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 14 నియోజకవర్గాలలో గల రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ ఉద్యోగస్తులు ఈ టోర్నమెంట్లో పాల్గొనవచ్చు. పాల్గొనే ఉద్యోగస్తులకు కలర్ టీ షర్ట్ లు అందజేయడం జరుగుతుందని,మచ్చ రామలింగారెడ్డి తెలిపారు.

ప్రతి డిపార్ట్మెంట్ ఈ టోర్నమెంట్లో పాల్గొనవచ్చునని ఆ డిపార్ట్మెంట్ హెడ్ తో సంతకాలతో ఎంట్రీ ఫార్మ్ పంపించాలని తెలిపారు.

ఎంప్లాయిస్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ లో పాల్గొనాలని ఆసక్తి ఉన్నవారు ఈనెల సెప్టెంబర్ 13 లోపు ఉద్యోగస్తులు ఎంట్రీలు ఇవ్వాలని మచ్చ రామలింగారెడ్డి కోరారు. ఎంప్లాయిస్ ప్రీమియర్ లీగ్ లో టీచర్లు రెవెన్యూ, పంచాయతీరాజ్, జ్యుడీషియల్,అన్ని శాఖల వారు పాల్గొని విజయవంతం చేయాలని మచ్చ రామలింగారెడ్డి కోరారు .

ఈనెల 13వ తారీకు లోపు అనంతపురం నగరంలోని కమలానగర్ లో గల అంకుశం పత్రిక కార్యాలయం నందు,సప్తగిరి సర్కిల్లో అందజేయాలని మచ్చ రామలింగారెడ్డి కోరారు .

ఇతర వివరాలకు సంప్రదించవచ్చును
కె. విజయ రాజు
ఆర్గనైజింగ్ సెక్రటరీ వెటర్నన్స్ క్రికెట్ అసోసియేషన్ .
సెల్ ఫోన్ నెంబర్ 9490062555

# యువ క్రికెటర్ల కోసం కదిలిన ఆర్డీటీ

-మొదటిపేజీ తరువాయి
క్రికెటర్లను తయారు చేయడమే లక్ష్యంగా ఎంపికలను చేయాలని ప్రతిభ ఉన్న గ్రామీణ యువ క్రికెటర్లను గుర్తించాలని మంచో ఫెర్రర్ నిర్ణయించారు జిల్లాస్థాయిలో ఎంపికైన యువ క్రికెటర్లకు అనంతపురంలోని అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నందు ప్రత్యేక శిక్షణా శిబిరాలు మ్యాచ్లను నిర్వహించాలని ఆర్డిటి సంస్థ నిర్ణయించింది జిల్లాలో ఎవరికి ఏ కష్టం వచ్చినా ముందుండే సేవ అంటే వెంటనే గుర్తొచ్చే సంస్థ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ). ఉన్నత వర్గాలతో సమానంగా పేదలకు విద్య, ఆరోగ్యం అందుబాటులోకి తేవడంతో పాటు సొంతింటి కల నెరవేర్చిందని చెప్పొచ్చు. ఇది ఏదో ఒక ఉమ్మడి అనంతపురం జిల్లాకే పరిమితం కాలేదు. ఉమ్మడి కర్నూలు, తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో వేలాది మంది పేద కుటుంబాల్లో ఆర్డీటీ వెలుగులు నింపింది. అయితే గ్రామీణ ప్రాంతాల్లో క్రికెట్ పట్ల యువత చూపుతున్న ప్రతిభను గుర్తించడంతో పాటు వారికి తగిన శిక్షణ, ప్రోత్సాహం, సహకారం అందించేందుకు రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) ఇప్పుడు ముందుకొచ్చింది. స్థానిక కుర్రాళ్లను అత్యుత్తమ స్థాయి వేదికపై తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగానే మొదటి మెట్టుగా సంస్థ తరపున క్రికెట్ డెవలప్మెంట్ కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ చైర్మన్‌గా మహిళా క్రికెట్ రాష్ట్ర మాజీ కార్యదర్శి, జర్నలిస్ట్ మచ్చా రామలింగారెడ్డిని ఎంపిక చేసి అండర్ 15, అండర్ 18 విభాగాల్లో ప్రతిభ చూపే బాల బాలికలను గుర్తించే బాధ్యతను ఆర్డీటీ అప్పగించింది. ఇందులో భాగాంగానే తొలి దశలో బాలికల ఎంపిక ప్రక్రియను ఆగస్టు 31 నుంచి సెప్టెంబరు 5 వరకు అంటే ఆగస్టు 31న హిందూపురం ఎంజీఎం స్కూల్, హిందూపురం, ఈ నెల 1న కదిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, 2న గుంతకల్లు రైల్వే గ్రౌండ్, 3న కళ్యాణదుర్గం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, 4న అనంతపురం ఆర్‌డీటీ స్పోర్ట్స్ సెంటర్, 5న అనంతపురం స్పోర్ట్స్ అకాడమీలో ఎంపిక ప్రక్రియ పూర్తి చేశారు. ఇందులో 6 మండలాల నుండి మొత్తం 500 మంది బాలికలు పాల్గొన్నారు. బాలుర విభాగానికి సంబంధించి గ్రామీణ క్రికెట్ ప్రతిభా అన్వేషణ ఈ నెల 16వతేదీ నుంచి అక్టోబర్ 7వ తేదీ వరకు 14 మండల కేంద్రాల్లో నిర్వహించనున్నారు. అర్హులైన వారందరూ రిజిస్ట్రేషన్ కోసం ఉదయం 9 గంటలకు సంబంధిత వేదికల వద్దకు చేరుకోవాలి. ఎంపిక ప్రక్రియ (ట్రయల్స్) ఉదయం 9:30 గంటలకు ప్రారంభం అవుతుంది. ఎంపిక ప్రక్రియ ఎక్కడంటే..

16 సెప్టెంబర్ 2026 -- మడకశిర
17 సెప్టెంబర్ 2026 -- పెనుకొండ
18 సెప్టెంబర్ 2026 -- హిందూపురం
22 సెప్టెంబర్ 2026 -- రాయదుర్గం
23 సెప్టెంబర్ 2026 -- కళ్యాణదుర్గం
24 సెప్టెంబర్ 2026 -- ఆత్మకూరు
25 సెప్టెంబర్ 2026 -- పుట్టపర్తి
28 సెప్టెంబర్ 2026 -- గుత్తి
29 సెప్టెంబర్ 2026 -- తాడిపత్రి
30 సెప్టెంబర్ 2026 -- గుంతకల్లు
1 అక్టోబర్ 2026 -- ఉరవకొండ
5 అక్టోబర్ 2026 -- కదిరి
6 అక్టోబర్ 2026 -- ధర్మవరం
7 అక్టోబర్ 2026 -- అనంతపురం

వయోపరిమితి -- అండర్ -- 15 విభాగానికి సంబంధించి 1 సెప్టెంబర్ 2011 నుండి 1 సెప్టెంబర్ 2014 మధ్య జన్మించి ఉండాలి.

అండర్ -- 18 విభాగానికి సంబంధించి 1 సెప్టెంబర్ 2008 నుండి 1 సెప్టెంబర్ 2011 మధ్య జన్మించి ఉండాలి మార్గదర్శకాలు జిల్లా స్థాయి లేదా అంతకంటే పై స్థాయి పోటీలలో పాల్గొనని --15, 18 విభాగాలకు చెందిన బాలుర క్రీడాకారులు ఈ ప్రతిభా అన్వేషణ కార్యక్రమానికి అర్హులు. ఈ కార్యక్రమం జరిగే రోజే నమోదు ప్రక్రియ కూడా జరుగుతుంది. పాల్గొనేవారు తమ ఆధార్ కార్డు, పుట్టిన తేదీ ధృవీకరణ పత్రాలను తప్పనిసరిగా సమర్పించాలి. అని ఆర్డిటి స్పోర్ట్స్ డైరెక్టర్ సాయి కృష్ణ తెలిపారు సత్యసాయి అనంతపురం జిల్లాలోని ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లను గుర్తించే కార్యక్రమాన్ని తీసుకున్నామని జిల్లాలోని యువత విద్యార్థులు చిన్నారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆర్డిటి స్పోర్ట్స్ డైరెక్టర్ సాయి కృష్ణ విజ్ఞప్తి చేశారు

## గజరాజుల సంరక్షణపై ఆరా

-మొదటిపేజీ తరువాయి
వివిధ అభివద్ధి పనులను సమీక్షించారు. అడవి ఏనుగుల సంచారాన్ని క్షేత్రస్థాయిలో ఏ విధంగా పర్యవేక్షిస్తున్నారనే విషయాన్ని ఏనుగుల ట్రాకర్లను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వన్యప్రాణులు--మానవుల మధ్య ఘర్షణలను తగ్గించేందుకు అటవీ శాఖ చేపడుతున్న ముందస్తు చర్యలను పార్వతీపురం డీఎఫ్ఓ ఎస్.వెంకటేష్, ఎఫ్ఆర్ఓ తదితర అధికారులు మ్యాప్ సహాయంతో నాగబాబుకి వివరించారు. ఏనుగులు సంచరించే అటవీ ప్రాంతాల్లో నెలకొన్న కఠినమైన భౌగోళిక పరిస్థితులు, వాటి కదలికలను పర్యవేక్షించడంలో ఎదురవుతున్న ఇబ్బందులును, క్షేత్రస్థాయి పరిస్థితులను తెలియజేశారు. ఏనుగుల సంరక్షణతోపాటు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అటవీ శాఖ అధికారులు, సిబ్బంది చేస్తున్న క్షేత్రస్థాయి కృషిని నాగబాబు అభినందించారు.

అనంతరం గుచ్చిమి సంరక్షణ కేంద్రంలోని జయంత్, అభిమన్యు అనే రెండు కుంకీ ఏనుగుల మావటిలతోపాటు పశు వైద్యుడిని నాగబాబు కలిశారు. ఏనుగుల ఆరోగ్యం, వాటి సంరక్షణ, ఆహారపు విధానం తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కుంకీ ఏనుగులకు రాగి, స్వీట్ కార్న్, చెరకు, బెల్లం వంటి ఆహారాన్ని తినిపించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సలహాదారుడు పి. మల్లికార్జున రావు, ఏపీసీసీఎఫ్ రాహుల్ పాండే, సీసీఎఫ్ బి.ఎన్.ఎన్. మూర్తి, విశాఖపట్నం సర్కిల్ సీసీఎఫ్ ఐ.కె.వి. రాజు, పార్వతీపురం మన్యం డిఎఫ్ఓ ఎస్. వెంకటేష్, విజయనగరం డిఎఫ్ఓ సోమసుందరంతోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## పెరిగిన డెంగ్యూ కేసులు

-మొదటిపేజీ తరువాయి
డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతాల్లో వెంటనే దోమల నియంత్రణ చర్యలు చేపట్టడంతో పాటు, వర్షాల కారణంగా నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి దోమల పెరుగుదలకు అడ్డుకట్ట వేయాలని సూచించారు. ప్రతి శుక్రవారం ఇళ్లలో, పరిసరాల్లో నీరు నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించి నీటిని తొలగించే కార్యక్రమంను సమర్థంగా నిర్వహించాలని, ప్రజల భాగస్వామ్యంతో దోమల పెరుగుదల ప్రాంతాలను తొలగించాలని మంత్రి పేర్కొన్నారు. జిల్లాల నుంచి వచ్చే వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, పరిస్థితి తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో వెంటనే చర్యలు చేపట్టాలని, సంబంధిత శాఖల సమన్వయంతో పారిశుద్ధ్య, దోమల నియంత్రణ కార్యక్రమాలను పటిష్ఠంగా అమలు చేయాలని ఆదేశించారు. కేసుల రిపోర్టింగ్ వ్యవస్థను పటిష్టం చేయడం ద్వారా ముందస్తు జాగ్రత్తలు ఇతర చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ విషయమై ప్రత్యేక దష్టి పెట్టాలని అధికారులకు స్పష్టం చేశారు. కేసులు కేసులు నమోదు పరిమితికి మించి పెరుగుతున్నప్పుడు వెంటనే అలర్టులు అన్ని స్థాయిలోని వారికి వచ్చేలా వ్యవస్థను రూపొందించుకోవాలని స్పష్టం చేశారు. అల్లూరి సీతారామరాజు, పోలవరం, పార్వతీపురం మన్యం, ఏలూరు ప్రాంతాల్లో రెండో విడత ఇళ్లలో మందు పిచికారీని పూర్తి చేయనున్నారు. అవసరాన్ని బట్టి ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో అదనపు విడత మందు పిచికారీ కూడా చేపట్టనున్నారు. అర్హులైన వారికి 5,99,367 దోమతెరల పంపిణీ చర్యలు మొదలయ్యాయి. ఆగస్టు 30 నాటికి రాష్ట్రంలో 1,475 డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. గత ఏడాది ఇదే సమయానికి 1,410 కేసులు నమోదయ్యాయి. ఈ ఏడాది కేసులు 4.6 శాతం పెరిగాయి. వైఎస్సార్ కడపలో కేసులు 48 నుంచి 128కు, చిత్తూరులో 73 నుంచి 112కు పెరిగాయి. కర్నూలులో మాత్రం 182 నుంచి 106కు, అనకాపల్లిలో 99 నుంచి 64కు కేసులు తగ్గాయి. డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతాల్లో వెంటనే దోమల నియంత్రణ చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. కేసుల చుట్టుపక్కల ఇళ్లలో మందు పిచికారీ, పొగ మందు కొట్టడం, దోమల పిల్లలను తొలగించడం వంటి చర్యలు చేపట్టనున్నారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన దారపనేని

**కనిగిరి సెప్టెంబర్ 13 అంకుశం న్యూస్**




కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దారపనేని మాట్లాడుతూ వినాయక చవితి పండుగ విఘ్నాలను తొలగించే తొలి దేవుడైన గణపతి జన్మదినం గా అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే పవిత్రమైన పండుగ అని, వినాయక చవితిని విగ్నేశ్వరుడైన శ్రీ గజాననుని జన్మదినంగా భావిస్తారని, ప్రతి సంవత్సరం భాద్రపద మాసం శుక్లపక్షం చవితి రోజున ఈ పండుగను జరుపుకుంటారని తెలిపారు. ఏ పనైనా ప్రారంభించే ముందు గణపతిని స్మరిస్తే ఎటువంటి విఘ్నాలు (ఆటంకాలు) లేకుండా పూర్తవుతాయని భక్తులకు ప్రగాఢ విశ్వాసమని అందుకే గణపతిని ప్రథమ పూజ్యుడు మరియు విఘ్నేశ్వరుడు అంటారని పేర్కొన్నారు. జ్ఞానానికి బుద్ధికి, సిద్ధికి అధిపతి అయిన గణనాథుడిని పూజించడం వలన సకల శుభాలు కలుగుతాయన్నారు. ఈ పండుగ రోజున ప్రకృతికి హాని చేయకుండా పర్యావరణ పరిరక్షణ నిమిత్తం కేవలం మట్టితో తయారైన వినాయక ప్రతిమలను ఇంటింటా ప్రతిష్టించి, పూజిస్తారని మట్టి విగ్రహం పంచభూతాల సమ్మిళితాన్ని, ప్రకృతి ఆరాధనను సూచిస్తుందని దారపనేని ఆకాంక్షించారు.

## సంప్రదాయబద్ధంగా చవితి ఉత్సవాలు నిర్వహించాలి కమిటీ లకు సూచనలుచేసిన సిఐ సుమంత్



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 13:** అనపర్తి సర్కిల్ పరిధిలో వినాయక చవితి ఉత్సవాలను సంప్రదాయబద్ధంగా, ప్రశాంత వాతావరణంలో, పోలీసు నిబంధనలకు లోబడి నిర్వహించాలని అనపర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వి.ఎల్.వి.కె. సుమంత్ సూచించారు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మండపాల నిర్వాహకులు పాటించాల్సిన నిబంధనలపై ఆయన విలేకరుల సమావేశంలో వివరించారు.అనపర్తి సర్కిల్ పరిధిలో ఇప్పటివరకు 252 వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతుల కోసం దరఖాస్తులు వచ్చినట్లు సీఐ తెలిపారు. నిబంధనలకు అనుగుణంగా పరిశీలించి అనుమతులు మంజూరు చేస్తున్నామని చెప్పారు. వినాయక మండపాల వద్ద అధిక శబ్దంతో స్పీకర్లు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు కలిగించరాదని సీఐ సుమంత్ స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారం ఉ .8 గంటల నుంచి రా.8 గంటల వరకు మాత్రమే భక్తి పాటలు ప్రసారం చేసుకోవాలని సూచించారు. శబ్ద కాలుష్యానికి కారణమయ్యే విధంగా సౌండ్ సిస్టమ్‌లను వినియోగించవద్దని తెలిపారు.వినాయక చవితి ఉత్సవాలను ఆధ్యాత్మిక, భక్తి భావంతో నిర్వహించాలని సీఐ కోరారు. మండపాల వద్ద డీజేలు ఏర్పాటు చేయడం, అసభ్యకర నృత్యాలు నిర్వహించడం వంటి కార్యక్రమాలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. నిబంధనలను ఉల్లంఘించే కార్యక్రమాలను ఉపేక్షించబోమని, సంబంధిత ఉత్సవ కమిటీలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమం విషయంలో కూడా నిర్వాహకులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సీఐ సూచించారు. పోలీసు శాఖ సూచించిన నిమజ్జన ప్రదేశాల్లోనే, నిర్దేశించిన నిబంధనలను పాటిస్తూ నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. నిమజ్జనం సమయంలో ప్రజలు, భక్తులు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉత్సవ కమిటీలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనపర్తి వి.ఎల్.వి.కె. సుమంత్, ఎస్సై వినయ్ ప్రతాప్ పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన పరిటాల శ్రీ రామ్



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 13** ఆదివారం ధర్మవరం నియోజకవర్గానికి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ గారి సంబంధించి లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేయడం జరిగింది. ఇందులో భాగంగా మా 21వ వార్డు గాంధీనగర్ లో ౨ా. రామచంద్ర అయనకు రూ. 74,424 రూపాయలు విలువైన చెక్కును మన పరిటాల శ్రీరామ్ అన్నగారు వార్డు టీడీపీ ఇంచార్జ్ ద్వారా ఇప్పించడం జరిగింది ఆరోగ్య సమస్యలకు ఆర్థిక ఇబ్బందులు అడ్డుకాకుడదనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అండగా నిలిచింది.నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ గారు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిన చేయడం జరిగింది

## అంకురార్పణతో శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవ ఘట్టాలకు బీజం

-మొదటిపేజీ తరువాయి
నవధాన్యాలను మొలకెత్తించి ఈ భూమండలమంతా పాడిపంటలతో, పశుపక్ష్యాదులతో సుభిక్షంగా, సస్యశ్యామలంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తారు.

సేనాధిపతి ఉత్సవం ....

శ్రీవారిసర్వసైన్యాధ్యక్షుడుశ్రీవిష్వక్సేనులవారిని ఈ సందర్భంగా ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపు చేపడతారు. జగద్రక్షకుడైన శ్రీవారికి నిర్వహించే బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు శ్రీ విష్వక్సేనులవారు ఈ విధంగా మాడ వీధుల్లో ఊరేగుతారని ప్రాశస్త్యం.

మేదినిపూజ.... నవధాన్యాలు మొలకెత్తేందుకు అవసరమైన పుట్టమన్ను కోసం ముందుగా భూదేవిని ప్రసన్నం చేసుకునేందుకు మేదినిపూజ నిర్వహిస్తారు.

# ఎండిపోయిన తోటలు కాదు కూటమి ప్రభుత్వం కూల్చివేసిన రైతుల భవిష్యత్తు"





**బుక్కరాయసముద్రం అంకుశం న్యూస్ సెప్టెంబర్ 13** మండలం పరిధిలోని చెన్నంపల్లి గ్రామం లో రైతులు, నాయకులు లతో కలిసి నీళ్లు లేక ఎండిపోయిన పంట చేనులు, పంట తోటలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సాకే శైలజనాథ్ పరిశీలించారు నీరు లేక ఎండిపోయిన పంట చేను,పండ్ల తోటలను చూస్తుంటే రైతుల పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో కళ్లకు కట్టినట్లు కనివిస్తోంది.ఏళ్ల తరబడి కష్టపడి పెంచుకున్నపండ్ల తోటలు నీరు అందక కళ్ల ముందే ఎండిపోతుంటే రైతు పడే బాధను మాటల్లో చెప్పలేం. ఒక్కో మొక్క వెనుక రైతు పెట్టుబడి ఉంది... అప్పు ఉంది... కుటుంబ భవిష్యత్తుపై ఆశ ఉంది. నీళ్లు ఉన్న చోటికి నీళ్లు వెళ్తున్నాయి... మరి మిగతా రైతులు పరిస్థితి ఏమిటి ప్రభుత్వం ఇప్పటికైనా వాస్తవ పరిస్థితిని గుర్తించాలి. కాగితాలపై లెక్కలు కాదు క్షేత్రస్థాయిలో ఎండిపోయిన ఈ తోటలను వచ్చి చూడాలన్నారు హెచ్ ఎల్ సి కాలువల దిగువ ప్రాంతాల్లో ఉన్న రైతులకు సాగునీరు అందించడంతో పాటు, తాగునీటి సమస్యను కూడా వెంటనే పరిష్కరించాలన్నారు. నీరు అందక పంటలు, పండ్ల తోటలు నష్టపోతున్న రైతులను ఆదుకునేందుకు ప్రత్యేక నష్టపరిహారం అందించాలన్నారు.

రైతు తోట ఎండిపోతే అది ఒక్క రైతు నష్టం కాదు ఒక కుటుంబం భవిష్యత్తు ఎండిపోవడం.

అందుకే మా డిమాండ్ ఒక్కటే,

"మన ప్రాంతానికి మన నీళ్లు ఇవ్వాలన్నారు.

రైతు తోటలను కాపాడాలన్నారు.

రైతు కుటుంబాలను ఆదుకోవాలన్నారు.

రైతు నీళ్ల కోసం అడుగుతున్నాడు... ప్రభుత్వం మాత్రం మాటలతో కాలం వెళ్లదీస్తోంది. మాటలు కాదు---నీళ్లు కావాలి! హామీలు కాదు---చర్యలు కావాలి!

ఈ ప్రాంత రైతుల గొంతుకగా వేము ప్రభుత్వాన్ని నిలదీస్తాం. మన ప్రాంతానికి మన నీళ్లు వచ్చే వరకు ప్రశ్నిస్తాం. రైతు తోటలు బతికే వరకు పోరాడతాం.

రైతు కన్నీళ్లు ఆగే వరకు వెనక్కి తగ్గేది లేదు!

రైతు కొండారెడ్డి మాట్లాడుతూ.. నేను 18 ఎకరాలలో వేరుశనగ పంట వేశాను కానీ బోర్లలో నీళ్లు రాక సకాలంలో పంటకు అందించలేక నేను వేసిన పంటలు పూర్తిగా ఎండిపోయాయి. ఎకరాకు దాదాపుగా 60 వేల నుంచి 80 వేల వరకు పెట్టుబడులు వచ్చాయి. ఇప్పుడు మా పరిస్థితి అగమ్య గోచరంగా ఉన్నది.

రైతు సరస్వతి మాట్లాడుతూ.. నేను 3.5 ఎకరాలలో వేరుశెనగ పంట వేశాను, పిల్లలను చదివించుకోవాలి అని ఎంతో ఆశతో అప్పుచేసి మరి పంట సాగు చేశాను. ఈ మధ్యకాలంలోనే నా భర్త కూడా పంటలలో నష్టం రావడం వలన అప్పుల బాధతో చనిపోయాడు. ఇప్పుడు ఎకరాకు 60000 పెట్టుబడి పెట్టి సాగు చేస్తే తీరా పంట చేతికి వచ్చే టైం లో నీళ్లు లేక పంట పూర్తిగా ఎండిపోయిందన్నారు.

చీని రైతు వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ... ఆరు ఎకరాలలో చీని తోటను సాగు చేస్తే బోర్లలో నీరు అడుగంటిపోయి కాపు కొచ్చినప్పుడు చెట్లు పూర్తిగా ఎండిపోయాయి. ఎకరాకు లక్షకు పైగా పెట్టుబడి వచ్చినది. అప్పులు చేసి పంటలు సాగు చేస్తే కనీసం పెట్టుబడి కూడా తిరిగి వచ్చేలా లేదు, ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం అందడం లేదు.

ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు గువ్వల శ్రీకాంత్ రెడ్డి, ఎల్లారెడ్డి, సరిబాల ప్రతాప్ రెడ్డి, చామలూరు రాజగోపాల్, భాస్కర్ రెడ్డి, ఉట్టి కాటమయ్య, నాగయ్య, శ్రీనివాస్ రెడ్డి, మంజునాథ్, శ్యాంసుందర్ రెడ్డి , మాంజనేయులు, సురేష్ బాబు, లక్ష్మిరెడ్డి నాగరాజు, నలపరెడ్డి, ఆంజనేయులు, సురేష్, రైతులు హనుమంత్ రెడ్డి, కాటమయ్య, కొండారెడ్డి, వెంకటరామిరెడ్డి, నాగేంద్ర రెడ్డి, సరస్వతి, సుధాకర్ రెడ్డి, లక్ష్మిరెడ్డి, మల్లికార్జున, మల్లేష్ కాటమయ్య, రామానాయుడు, ఆంజనేయులు, సుబ్బారెడ్డి, రఘు నందన, నాగేష్, మనోహర్ రెడ్డి, అంజన్ రెడ్డి, పెద్ద వీరయ్య, నల్లపురెడ్డి, నాగరాజు, వెంకట రాముడు తదితరులు పాల్గొన్నారు

# వైయస్ఆర్‌సీపీ నియోజకవర్గ స్థాయి సమావేశంలో పార్టీ శ్రేణులకు ఐడీ కార్డుల పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే సత్తి





**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్:** అనపర్తిలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి పదవుల్లో ఉన్న వైయస్ఆర్‌సీపీ శ్రేణులకు ఐడీ కార్డులను అందజేశారు. అనంతరం సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణులు సమిష్టిగా పనిచేయాలని, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్ స్థానాలకు మహిళా, పురుషుల రిజర్వేషన్ల ఆధారంగా తగిన అభ్యర్థులను ముందుగానే గుర్తించాలని ఆయన పిలుపునిచ్చారు. రిజర్వేషన్లు ఖరారైన తర్వాత సమయం చాలా తక్కువగా ఉంటుందని, కాబట్టి ప్రతి గ్రామంలో సీనియర్ నాయకులు సమావేశమై ప్రతి కేటగిరీకి రెండు మూడు ప్రత్యామ్నాయ పేర్లను సిద్ధం చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని, రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేకత తుఫానులా మారి కూటమిని కొట్టుకుపోయేలా చేస్తుందని సూర్యనారాయణ రెడ్డి ధ్వజమెత్తారు. ప్రభుత్వం ఎటువంటి సంక్షేమ పథకాలను అమలు చేయడంలేదని, కేవలం ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే ఇప్పుడు పెన్షన్ల హామీలతో చంద్రబాబు ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ప్రోత్సాహంతో వైయస్ఆర్‌సీపీ సానుభూతిపరులు, మద్దతుదారుల ఓట్లను తొలగించేందుకు కుట్రలు పన్నుతున్నారని, పనుల నిమిత్తం బయట ప్రాంతాల్లో ఉండే పార్టీ మద్దతుదారులను లక్ష్యంగా చేసుకుని ఓట్ల తొలగింపునకు అర్జీలు ఇప్పిస్తున్నారని మండిపడ్డారు.

ఈ అక్రమ ఓట్ల తొలగింపు కుట్రలను తిప్పికొట్టేందుకు కార్యకర్తలు మరియు గ్రామాల నాయకులు వెంటనే కార్యాచరణ చేపట్టాలని కోరారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో పేర్లు ఉన్నప్పటికీ అభ్యంతరాలు వచ్చిన ఓటర్లు స్వయంగా అధికారుల ముందుకు వెళ్లి తమ గుర్తింపు, నివాస ఆధారాలను చూపించుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి ఒక్క కార్యకర్త బాధ్యతగా వ్యవహరించి అర్హులైన ఓటర్ల హక్కులను కాపాడాలని ఈ సందర్భంగా సత్తి సూర్యనారాయణ రెడ్డి పిలుపునిచ్చారు.

# ఈనెల 16, 17, 18వ తేదీల్లో మైనారిటీల సంక్షేమ కమిటీ పర్యటన..

: జిల్లా పర్యటనకు రానున్న శాసనసభ మైనారిటీల సంక్షేమ కమిటీ ఛైర్మన్ మహమ్మద్ నసీర్ అహ్మద్, సభ్యులు దగ్గుపాటి ప్రసాద్, ప్రత్తిపాటి పుల్లారావు, బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, బోడే ప్రసాద్, సిహెచ్.వంశీకృష్ణ శ్రీనివాస్, షాజహాన్ బాషా, సుందరపు విజయ్ కుమార్, ఐజాక్ బాషా..

: జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..

**అంకుశం న్యూస్అనంతపురం, సెప్టెంబర్ 13 :** అనంతపురం జిల్లాలోలిఈనెల 16, 17, 18వ తేదీల్లో ఆంధ్రప్రదేశ్ శాసనసభ మైనారిటీల సంక్షేమ కమిటీ అనంతపురం జిల్లాలో పర్యటించనుందని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మైనారిటీల సంక్షేమ కమిటీ ఛైర్మన్ మహమ్మద్ నసీర్ అహ్మద్, సభ్యులు దగ్గుపాటి ప్రసాద్, ప్రత్తిపాటి పుల్లారావు, బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, బోడే ప్రసాద్, సిహెచ్.వంశీకృష్ణ శ్రీనివాస్, షాజహాన్ బాషా, సుందరపు విజయ్ కుమార్, ఐజాక్ బాషా జిల్లా పర్యటనకు రానున్నారని తెలిపారు. వారి జిల్లా పర్యటన వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 16వ తేదీన బుధవారం ఉదయం 10.30 గంటలకు అమరావతి వెలగపూడిలోని అసెంబ్లీ కమిటీ హాలులో సభ్యుల సమావేశం అవుతారు. అక్కడి నుంచి విజయవాడకు వెళతారు. మధ్యాహ్నం 01:30 గంటలకు విజయవాడ నుంచి బయలుదేరి ఉదయం 03.00 గంటలకు అనంతపురం చేరుకుంటారు. ఈనెల 17వ తేదీన గురువారం ఉదయం 10:00 గంటలకు అనంతపురంలోని శ్రీ కృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో మైనారిటీలకు రిజర్వేషన్ల అమలు నిమిత్తం విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్‌తో సమావేశం అవుతారు. మధ్యాహ్నం 02:00 గంటలకు అనంతపురం మరియు పరిసర ప్రాంతాల్లోని మైనారిటీల సంక్షేమ వసతి గృహాలు మరియు కళాశాలల సందర్శన చేస్తారు. అనంతరం అనంతపురంలోని స్టేట్ గెస్ట్ హౌస్‌లో రాత్రి బస చేస్తారు. ఈనెల 18వ తేదీన శుక్రవారం ఉదయం 10.00 గంటలకు అనంతపురంలోని జెడ్.పి.హాల్‌లో మైనారిటీ సంక్షేమ సంస్థలు మరియు వ్యక్తుల నుండి వినతిపత్రాల స్వీకరణ చేస్తారు. మధ్యాహ్నం 2.00 గంటలకు అనంతపురం జిల్లాలో మైనారిటీల ప్రయోజనం కోసం చేపట్టిన సేవలలో రిజర్వేషన్ల అమలు, అభివృద్ధి కార్యక్రమాలు మరియు సంక్షేమ పథకాలపై చర్చించడానికి అనంతపురం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ మరియు ఇతర జిల్లా అధికారులతో సమావేశం అవుతారు. సాయంత్రం 5.00 గంటలకు అధికారులచే అనంతపురం మరియు దాని పరిసర ప్రాంతాలలోని ముఖ్యమైన ప్రదేశాల సందర్శన ఏర్పాటు చేయబడింది. రాత్రి 09.00 గంటలకు అనంతపురం నుంచి విజయవాడ బయలుదేరి వెళతారు.

## పద్మావతీ అమ్మవారికి రూ.3.78 లక్షల విలువైన వజ్రాభరణాల విరాళం

**అంకుశం న్యూస్ తిరుపతి సెప్టెంబర్ 13** తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారికి రూ.3.78 లక్షల విలువైన అరుదైన వజ్రాభరణాలను బెంగళూరుకు చెందిన శ్రీమతి సి. పద్మజ, శ్రీ కె. రాఘవేంద్రరావు దంపతులు శనివారం ఆలయ అధికారులకు భక్తిశ్రద్ధలతో విరాళంగా అందజేశారు. అన్‌కట్ వజ్రాలు, కెంపులు, పచ్చలతో అలంకరించిన ఒక జత స్టడ్స్‌ను అమ్మవారి సేవకు సమర్పించారు. అమ్మవారి అనుగ్రహం పొందాలనే భక్తిభావంతో ఈ ఆభరణాలను సమర్పించినట్లు దాతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అర్చకులు బాబు స్వామి, ఆలయ ఏఈవో దేవరాజులు, ఏవీఎస్‌వో శ్రీహరి రావు, సూపరింటెండెంట్ సురేష్, ఆలయ ఇన్‌స్పెక్టర్ చలపతి తదితరులు పాల్గొన్నారు.



## అధిక డిజె శబ్దాలు చేస్తే చర్యలు తప్పవు.. జిల్లా ఎస్పీ జగదీష్....




గుండె జబ్బు బాధితులు, వయోవృద్ధులు, చిన్న పిల్లలు, ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న ప్రజలను దృష్టిలో ఉంచుకుని.రాత్రి 10 గంటల తర్వాత అధిక సౌండ్ సిస్టమ్స్ వినియోగించకుండా సహకరించండి. వివాహాలు, ఊరేగింపులు, తదితర వేడుకల్లో అధిక శబ్దాలు చేసే సౌండ్ సిస్టమ్స్‌ను రాత్రి 10 గంటల తర్వాత ఉపయోగించి ప్రజలను అసౌకర్యానికి గురిచేస్తే చర్యలు తప్పవు.డీజేలకు పూర్తిగా నిషేధం.ఏ సమయంలోనైనా డీజేలు వినియోగించడం పూర్తిగా నిషేధం. నిబంధనలను ఉల్లంఘిస్తే.డీజే, సంబంధిత పరికరాలను, డీజే ఏర్పాటు చేసిన వాహనాన్ని సీజ్ చేయడంతో పాటు, డీజే యజమానులు, ఈవెంట్ నిర్వాహకులపై చట్టరీత్యా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.సుప్రీంకోర్టు ఆదేశాలు, శబ్ద కాలుష్య నియంత్రణ చట్టాలను పాటించాలి సుప్రీంకోర్టు ఆదేశాలు, శబ్ద కాలుష్య నియంత్రణ చట్టాలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై పోలీసు శాఖ ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్పీ పి. జగదీష్ స్పష్టం చేశారు.

ప్రజల ఆరోగ్య భద్రత, సౌకర్యం శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా రాత్రి 10 గంటల తర్వాత అధిక శబ్దాలు చేసే సౌండ్ సిస్టమ్స్ వినియోగించకూడదనే నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ప్రజలు, పోలీసు శాఖ విధించిన ఈ నిబంధనలను ఖచ్చితంగా పాటించి సహకరించాలని జిల్లా ఎస్పీ పి. జగదీష్ విజ్ఞప్తి చేశారు.వేడుకలు మన ఆనందం కోసం. ఇతరుల ప్రశాంతతను భంగం చేయడానికి కాదు.

## కరువును జాతీయ విపత్తుగా ప్రకటించాలి

-సిపిఐ జాతీయ కార్యదర్శి కే రామకృష్ణ

-అడుగశీటిన భూగర్భ జలాలు

బత్తలపల్లి మండలంలో సీపీఐ బృందం పర్యటన



**అంకుశం బత్తలపల్లి సెప్టెంబర్ 13** ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటిపోవడంతో ఉద్యాన రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. వేల ఎకరాల్లో చిని, మామిడి తోటలు కళ్లముందే ఎండిపోతుండటంతో రైతులు కంటతడి పెడుతున్నారు. గుమ్మలకుంట గ్రామానికి చెందిన రైతు నాగిరెడ్డి తోటను సీపీఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కె.రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేవరగుడి జగదీష్ తో కలిసి ఆయన ఆదివారం గుమ్మలకుంట గ్రామంలోని రైతు నాగిరెడ్డి పొలంను పరిశీలించారు. ఎండిన తోటలను చూసి వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ "ఉమ్మడి అనంతపురం జిల్లాలో 30 ఏళ్ల తర్వాత మళ్లీ దుర్భర కరువు పరిస్థితులు నెలకొన్నాయి. రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైంది. వెంటనే కరువు మండలాలుగా ప్రకటించి, కరువును జాతీయ విపత్తుగా ప్రకటించాలి" అని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక సహాయక చర్యలు చేపట్టి రైతులకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, చేతి వృత్తిదారుల సంఘం అధ్యక్షులు జింకా చలపతి, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మధు, బత్తలపల్లి మండల కార్యదర్శి వెంకటేష్, ధర్మవరం పట్టణ కార్యదర్శి రవి, అలాగే సీపీఐ బృందంతో పాటు వైఎస్సార్ పార్టీ మండల మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, గుమ్మలకుంట గ్రామ రైతు గంటాపురం బాబప్ప, వైఎస్సార్సీపీ నాయకులు సంద్ర రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాయవరం లో రూ.25 లక్షలతో మల్టీపర్పస్ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వేగుళ్ళ



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 13:** రాయవరం గ్రామంలో ఎస్.సి ఏరియా ప్రజల సుదీర్ఘ నిరీక్షణకు తెరపడింది. స్థానిక ప్రజల సామాజిక, సాంస్కృతిక అవసరాల కోసం రూ. 25.00 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న మల్టీపర్పస్ యాక్టివిటీ సెంటర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట శాసనసభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై భూమిపూజ నిర్వహించి శంకుస్థాపన పలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ ఎస్.సి ఏరియాలోని ప్రజలు తమ శుభకార్యాలు, సమావేశాలు సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి ఈ భవనం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ముందు డా॥బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉండవల్లి రాంబాబు, గ్రామశాఖ అధ్యక్షులు కోట వెంకటరమణ, యేలే చిన్న, కందుకూరి గంగరాజు, ఇందుకుమల్లి అరుణ్, వల్లూరి శ్రీనివాస్, బర్ల రాజు, నూలు వీరవెంకట సత్యనారాయణ, షేక్ వల్లి, ఆర్.వి.వి.ఎస్ చౌదరి, తాడి రామచంద్రారెడ్డి, తేతలి సుబ్బిరామిరెడ్డి,నౌడు వెంకటరమణ,కొల్లి రాంబాబు, పులగం శ్రీనివాసరెడ్డి, నేతల సురేష్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.